క్లుప్తంగా

నేటి నుంచి ఓపెన్ డిగ్రీ తరగతులు

కందనూలు: అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం పరిధిలో డిగ్రీ విద్యను అభ్యసిస్తున్న 3వ, 5వ సెమిస్టర్ విద్యార్థులకు కౌన్సెలింగ్ తరగతులు ఈనెల 5వ తేదీ నుంచి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రారంభమవుతాయని సమన్వయకర్త వర్కాల శ్రీనివాసులు శనివారం ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ప్రతి ఆదివారం, రెండవ శనివారం కళాశాలలో నిర్వహించే తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 7382929779 నంబర్‌కు ఫోన్ చేసి సంప్రదించాలని తెలిపారు.

కార్వంగలో అవగాహన



తెలకపల్లి: మండలంలోని కార్వంగలో గ్రామీణ వికాస్ బ్యాంకు ఆధ్వర్యంలో శనివారం ప్రజలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. బ్యాంకు మేనేజర్ పరమేశ్వర్ మాట్లాడుతూ చుట్టు పక్కల జరుగుతున్న లంచగొండితనం దేశ అభివృద్ధికి అవరోధం కలిగిస్తుందన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు, పౌరులు లంచాన్ని వ్యతిరేకించాలన్నారు. లంచం ఇవ్వకూడదని, తీసుకోకూడదని గ్రామస్తులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో తులసమ్మ, పీపీ శాస్త్రి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనానికి తరలిరండి

మన్ననూర్: హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న అచ్చంపేట నియోజకవర్గ ఓటర్లతో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ సమక్షంలో ఆదివారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్‌లో బాలాపూర్ చౌరస్తా వైఎఆర్ గార్డెన్‌లో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనం జయప్రదం చేయాలని అమ్రాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరినారాయణ పిలుపునిచ్చారు. అభివృద్ధి కోసం మనమంతా కలిసి రావాలని ఆయన కోరారు.

ఊర్కొండ కాంగ్రెస్ నాయకులకు పదవులు



నిఖిల్‌రెడ్డి

ఊర్కొండ: మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులకు పలు పదవులను కేటాయించారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి గుండుపల్లి పరిధిలోని రెడ్యాతండాకు చెందిన జర్పులావత్ రమేష్ నాయక్, గుడిగానిపల్లికి చెందిన వీరస్వామికి కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధిగా శనివారం డీసీసీ అధ్యక్షుడు వంశీకృష్ణ నియామకపత్రాలు అందజేశారు. అదేవిధంగా జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శిగా ఊరుకోండపేటకు చెందిన అబ్దుల్ సమిని నియామకపత్రాన్ని అందజేశారు. పార్టీ మండల వర్కింగ్ అధ్యక్షుడిగా నిఖిల్‌రెడ్డిని నియమించారు.

పర్వతాన్ని అధిరోహించిన విద్యార్థికి సన్మానం



బల్మూర్: మండలంలోని కొండనాగుల ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి జయరాం సిక్కిం రాష్ట్రంలోని ఏఎల్‌డీ–22 పర్వతాన్ని ఈనెల1న 5,300 మీటర్ల ఎత్తును ఒకే రోజు చేరుకోని తెలంగాణలో మొదటి బహుమతి పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.రాంచంద్రం శనివారం తెలిపారు. ఈ సందర్భంగా అతన్ని కళాశాలలో ఘనంగా సన్మానించారు.

బీఎస్పీలోకి చేరిక



బిజినేపల్లి: మండలంలోని సల్కర్‌పేటలో శనివారం ఆయా పార్టీల నుంచి కార్యకర్తలు బీఎస్పీలో చేరారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలో ఆధిపత్య పోరు కొనసాగుతుందని, దానికి నిరసనగానే బీఎస్పీలో చేరుతున్నట్లు నాగర్‌కర్నూల్ బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్తపల్లి కుమార్ తెలిపారు. సల్కర్‌పేటలో శనివారం గడప గడపకు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కొట్ల రాజు, బలరాం, శంకర్, రాములు, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

మామిడి తోట ధ్వంసం



కోడేరు: మండల కేంద్రానికి చెందిన గొల్ల బాలస్వామి పొలంలో గుర్తు తెలియని వ్యక్తులు శనివారం రాత్రి మామిడి తోటలోకి వెళ్లి 30 మామిడి చెట్లను ధ్వంసం చేశారు. బాధితుడు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ శేఖర్‌రెడ్డి తెలిపారు. గతంలో కూడా మామిడి తోటలను ధ్వంసం చేశారని ఆయన కన్నీటి పర్యాంతమయ్యారు.

ఎన్నికల నియమావళి పాటించాలి



మన్ననూర్ బార్డర్ చెక్‌పోస్టు వద్ద తనిఖీ చేస్తున్న పోలీసులు



చారకొండలో వాహనాల తనిఖీ చేస్తున్న అధికారులు

చారకొండ: ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ పాటించాలని ఫ్లయింగ్ స్క్వాడ్ మేజిస్ట్రేట్ చిన్న హుస్సేన్ తెలిపారు. మండల కేంద్రంలో శనివారం ప్రధాన రహదారిపై వాహనాల తనిఖీ నిర్వహించారు. ప్రతి వాహనాన్ని పరిశీలించారు. రూ.50వేలకు మించి నగదుతో ప్రయాణం చేయొద్దని సూచించారు. ఎవరైనా అతిక్రమించి అక్రమాలకు పాల్పడితే సీ విజిల్ యాప్‌లో ఫిర్యాదు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

వెల్దండ: మండలంలోని కొట్రగేట్ వద్ద ఏర్పాటు చేసిన అంతర్ జిల్లా చెక్‌పోస్టు వద్ద శనివారం ముమ్మరంగా వాహనాలను తనిఖీ చేశారు. ఎన్నికల ప్రత్యేక అధికారి దేవన్న మాట్లాడుతూ డబ్బులు, మద్యాన్ని అక్రమంగా తరలించకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

చెక్‌పోస్టుల వద్ద గట్టి బందోబస్తు..

మన్ననూర్: ఎన్నికల నిబంధలను అనుసరిస్తూ మన్ననూర్ చెక్‌పోస్టు వద్ద స్పెషల్ పోలీస్ బలగాలతో గట్టి నిఘా ఏర్పాటు చేసినట్లు అమ్రాబాద్ సీఐ ఆదిరెడ్డి, ఎస్ఐ వీరబాబు తెలిపారు. శ్రీశైలం–హైదరాబాద్ ప్రధాన రహదారి శ్రీశైలం, మద్దిమడుగు పుణ్యక్షేత్రాలు ఉన్నందున నిత్యం వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు చేస్తుంటాయి. ఈ క్రమంలో నిబంధనలు అనుసరిస్తూ నాలుగు ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది ప్రతి వాహనం తనిఖీ చేశారు. అప్పుడప్పుడు ఫ్లయింగ్ స్క్వాడ్ టీం కూడా ఆకస్మిక తనిఖీలు చేస్తున్నారు. అధికారిక లెక్కల ప్రకారం తనిఖీల్లో భాగంగా ఇప్పటి వరకు రూ.10.50 లక్షలు, మద్యం స్వాధీనం చేసుకుని అధికారులకు అప్పజెప్పినట్లు సీఐ తెలిపారు.

పథకాలపై ఇంటింటికీ వెళ్లి వివరించండి



పెంట్లవెల్లిలో మాట్లాడుతున్న అభిలాష్‌రావు



కొల్లాపూర్‌లో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే తల్లి బిచ్చమ్మ

కొల్లాపూర్/పెద్దకొత్తపల్లి/పెంట్లవెల్లి: పెంట్లవెల్లి మండలంలోని బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలతో శనివారం బీఆర్ఎస్ నాయకుడు అభిలాష్‌రావు సమావేశమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పలు సంక్షేమ పథకాలపై ప్రతి కార్యకర్త, నాయకులు, ప్రజాప్రతినిధులు గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. 20ఏళ్లలో లేని అభివృద్ధిని నాలుగేళ్లలో చేసిన ఘనత ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డిదేనని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు.

సైనికుల్లా పనిచేయాలి..

గ్రామాలలో బీఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుధాకర్‌రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఫంక్షన్‌హాల్‌లో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, పథకాలను గురించి ప్రజలకు వివరించాలన్నారు.

ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే తల్లి..

కొల్లాపూర్ పట్టణంలోని వరిదేల ప్రాంతంలో ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి తల్లి బిచ్చమ్మ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి తన కొడుకును గెలిపించాలని కోరారు. గడిచిన మూడేళ్ల కాలంలో నియోజకవర్గం అభివృద్ధి కోసం కృషిచేశాడని, మరో అవకాశం ఇవ్వాలని ఆమె కోరారు. ఆమె వెంట వెంకటస్వామిగౌడ్, మధుగం బాలస్వామియాదవ్, ఎల్లగౌడ్, అభిషేక్‌చారి, కురుమయ్య, శ్రీనివాస్‌గౌడ్ తదితరులున్నారు.

అభివృద్ధికే పట్టం కట్టండి



బీఆర్ఎస్ కండువా కప్పుతున్న ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు

అచ్చంపేట రూరల్/ఉప్పునుంతల/చారకొండ: ప్రతిపక్ష పార్టీల నాయకుల మాటలు నమ్మొద్దని, అభివృద్ధికే పట్టం కట్టాలని ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు అన్నారు. శనివారం పట్టణంలోని 16వ వార్డు కాంగ్రెస్ నాయకుడు ఖలీల్‌తో పాటు పలు మండలాలకు చెందిన నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శివ, రమేష్, రహ్మత్ తదితరులు పాల్గొన్నారు.

జోరుగా ఎన్నికల ప్రచారం..

మండలంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజుకు మద్దతుగా మండల స్థాయి నాయకులు కట్టా గోపాల్‌రెడ్డి, రవీందర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ సత్తు భూపాల్‌రావు ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లు వేయాలని అభ్యర్థిస్తున్నారు.

బల్మూర్: బీఆర్ఎస్ అభ్యర్థి గువ్వల బాలరాజు పోలీశెట్టిపల్లిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. వారు తమను ఆదరించి ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని కోరారు.

చారకొండ: మండలంలోని అగ్రహారంతండా పంచాయతీకి చెందిన 20 మంది కాంగ్రెస్ సీనియర్ నాయకులు శనివారం మండల కేంద్రంలో అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వంశీకృష్ణ వ్యవహార శైలి నచ్చక పార్టీ మారుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రశాంత్ నాయక్, రాంలాల్ ఉన్నారు.

ఆదరిస్తే అభివృద్ధి చేస్తా



చిన్ననముద్దునూరులో ప్రచారం నిర్వహిస్తున్న రాజేష్‌రెడ్డి

తెలకపల్లి: ఎమ్మెల్యేగా గెలిపించి ఆశీర్వదిస్తే అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. ప్రజాచైతన్య యాత్రలో భాగంగా గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో శనివారం మండలంలోని చిన్నముద్దునూరు, రాంరెడ్డిపల్లి, దాసుపల్లి, బండపల్లిలో ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, వెంటనే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని, పింఛన్లు ఇస్తామని, ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని అన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక..

మండలంలోని పెద్దపల్లికి చెందిన తొగరి నిరంజన్ అనుచరులతో కలిసి కాంగ్రెస్ నాయకుడు వెంకటయ్యగౌడ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. కాంగ్రెస్ ద్వారానే పేద ప్రజలకు మేలు కలుగుతుందన్నారు. కార్యక్రమంలో నిరంజన్, కరుణాకర్, బుగ్గస్వామి, కృష్ణ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పంటలకు డీ కాంపోస్టుతో మంచి ఫలితాలు



డీ కాంపోస్టు తయారు చేయిస్తున్న సంస్థ పెసిలిటేటర్ అంతయ్య

మన్ననూర్: మన్ననూర్ గ్రామంలో రైతు బాలస్వామి సాగు చేస్తున్న మిరప పంటలను ఐసీఐసీఐ సంస్థ పెసిలిటేటర్ అంతయ్య సందర్శించి శనివారం పలు సూచనలు చేశారు. మిరప, పత్తి, వేరుశనగ, కంది తదితర పంటలను ఆశించే క్రిమి కీటకాలను రైతులు మూడు పద్ధతుల ద్వారా నివారించుకోవచ్చునని తెలిపారు. జిగురు కలిగిన అట్టలు, లింగాకార తొడుగులు అక్కడక్కడ ఉంచడం, డీ కాంపోస్టును పంట పొలంలో పిచికారి చేయడం పద్ధతులతో చీడపీడల నుంచి రక్షణ పొందడంతో పాటు పంటలు శ్రేష్ఠంగా ఉండి అధిక దిగుబడి వస్తుందని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో రసాయన ఎరువులు వాడొద్దని సేంద్రియ ఎరువులు ఉపయోగిస్తే మంచి ఫలితాలు వస్తాయని రైతులకు తెలియజేశారు.

వైన్స్ ఏర్పాటుపై స్థానికుల అభ్యంతరం



మున్సిపల్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు

కొల్లాపూర్: పట్టణంలోని 13వ వార్డులో మహెబూబ్ సుబానీ దర్గా సమీపంలో వైన్స్ దుకాణం ఏర్పాటు కోసం చేపట్టిన పనులను శనివారం స్థానికులు అడ్డుకున్నారు. నివాస గృహాల మధ్య దుకాణం ఏర్పాటు చేయొద్దని వారించారు. పక్కనే దర్గా, ఎదురుగా అంగన్‌వాడీ స్కూల్, సమీపంలో ప్రైవేట్ స్కూల్, చుట్టూ నివాస గృహాలు ఉన్నాయని వారు తెలిపారు. ఈ అంశాలను దృష్టిలో పెట్టుకుని వైన్స్ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వొద్దని మున్సిపల్ కార్యాలయం, ఎక్సైజ్ కార్యాలయంలో వారు వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రహీంపాష, కిరణ్ యాదవ్, నారాయణ, బాలస్వామి, రాంబాబు, ఖాజా, గౌస్, పాండు, తిరుపతయ్య, శివశంకర్ తదితరులున్నారు.

బోయలను ఎస్టీ జాబితాలో చేరుస్తాం



కొల్లాపూర్‌లో మాట్లాడుతున్న ఎల్లేని సుధాకర్‌రావు

కొల్లాపూర్/పెంట్లవెల్లి: వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు తన వంతు కృషి చేస్తానని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు హామీ ఇచ్చారు. శనివారం పట్టణంలో వాల్మీకి బోయల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. తనను ఎన్నికల్లో గెలిపిస్తే నియోజకవర్గ రూపురేఖలు మారుస్తానని వెల్లడించారు. ఏడాది కాలంలో వంద పరిశ్రమలు తీసుకువస్తానని తెలిపారు. ఐదేళ్లలో దేశం గుర్తించే విధంగా తీర్చిదిద్దుతానన్నారు. అనాథలైన విద్యార్థులకు ఉన్నత చదువులకు అయ్యే ఖర్చును తానే భరిస్తానని తెలిపారు. గత ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ నియోజకవర్గ అభివృద్ధికి దోహదపడే 167కే జాతీయ రహదారి, సోమశిల వంతెన నిర్మాణాలకు కేంద్రాన్ని ఒప్పించి నిధులు తీసుకువచ్చానన్నారు. గత పాలకులు, ప్రస్తుత పాలకులు చేసిందేమీ లేదన్నారు. వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలనే అంశం న్యాయబద్ధమైనదన్నారు. ఈ అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకువెళ్తానన్నారు. కార్యక్రమంలో రోజారమణి, శశికాంత్ నాయుడు, శ్రీరామ్‌నాయుడు, కాటం మల్లికార్జున్, బొగ్గు కురుమయ్య, పుట్ట నాగరాజు, రమేష్, పల్లవి, రామకృష్ణ, పారిజాతమ్మ, మధు తదితరులు పాల్గొన్నారు.

ఒక్కసారి ఎమ్మెల్యేగా ఆశీర్వదించండి..

పెంట్లవెల్లి మండలంలోని మంచాలకట్టలో శనివారం నిర్వహించిన పరివర్తన కార్యక్రమంలో భాగంగా బీజేపీ అభ్యర్థి ఎల్లేని సుధాకర్‌రావు పాల్గొని మాట్లాడారు. ఏళ్ల తరబడి అధికారంలో ఉన్న జూపల్లి కృష్ణారావు, ప్రస్తుత ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి నియోజకవర్గాన్ని వెనక్కి నెట్టారు తప్పా అభివృద్ధి చేసిందేమీ లేదన్నారు. తనను ఎమ్మెల్యేగా ఒక్కసారి గెలిపిస్తే నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తానన్నారు. అనంతరం కళాకారులు నిర్వహించిన ధూందాంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు పథకాలపై పాటలు పాడుతూ ప్రజలకు వివరించారు.

ఉపాధ్యాయుడి కుటుంబానికి అండగా..



కోడేరు: మండలంలోని సింగాయిపల్లికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు భీంరెడ్డి గత నెలలో అకాల మరణం చెందడంతో శనివారం పీఆర్‌టీయూ టీఎస్ ఆధ్వర్యంలో కుటుంబానికి రూ.లక్ష చెక్కును అందజేసినట్లు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి సురేందర్‌రెడ్డి తెలిపారు. భీంరెడ్డి అకాల మరణం బాధాకరమన్నారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలకృష్ణయ్య, లక్ష్మిరెడ్డి, గోపాల్‌నాయక్, రాంచందర్‌రావు, సత్యనారాయణరెడ్డి, బిచ్చనాయక్, లాల్‌సింగ్, పురుషోత్తం, అంజిలాల్, రూప్లానాయక్ తదితరులు పాల్గొన్నారు.

సారా తరలిస్తున్న మహిళపై కేసు

ఉప్పునుంతల: మండలంలోని దేవదారికుంటతండాకు చెందిన కాట్రావత్ బిచ్చి సారాను తరలిస్తూ శనివారం ఉదయం గుట్టమీది తంజా స్టేజీ వద్ద పట్టుబడినట్లు ఏఎస్ఐ అంజయ్య తెలిపారు. ఆమె వద్ద నుంచి 10 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ తెలిపారు.

భవన నిర్మాణ పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న ఇంజినీరింగ్ అధికారులు

తాదూరు: మండల కేంద్రంలో నిర్మిస్తున్న సింగిల్ విండో కార్యాలయ నిర్మాణ పనులను శనివారం ఇంజినీరింగ్ అధికారులు మణికంఠ, ప్రశాంత్‌రెడ్డి పరిశీలించారు. ఈ భవన నిర్మాణానికి సామగ్రి నాణ్యతగా ఉండాలని పనులలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఇటుక మన్నికగా ఉందని త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు. గాలి, వెలుతురు వచ్చేలా వెంకిలెటర్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు.

మరోసారి గులాబీ జెండా ఎగరేద్దాం



బీఆర్ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

కల్వకుర్తి/వెల్దండ/కల్వకుర్తి రూరల్: రాష్ట్రంలో మరోసారి గులాబీ జెండా ఎగరవేద్దామని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పిలుపునిచ్చారు. వెల్దండ మండలంలోని కొత్తండాకు చెందిన 50మంది పలు పార్టీలకు చెందిన నాయకులు శనివారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి కారు గుర్తుకు ఓట్లు వేయించాలన్నారు. కల్వకుర్తిలో గులాబీ జెండాను ఎగరవేసి కేసీఆర్‌కు కానుకగా అందించాలన్నారు. కార్యక్రమంలో శేఖర్, రవినాయక్, బుడయ్య, దేవుజ, శంకర్, జాని, రాము, రమేష్, పత్య, రాజేందర్, రమేష్, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

సంక్షేమ పథకాలే పార్టీకి శ్రీరామరక్ష..

రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌కు శ్రీరామ రక్ష, రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని సింగల్‌విండో చైర్మన్ జూపల్లి భాస్కర్‌రావు పేర్కొన్నారు. వెల్దండలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.

కష్టపడి పనిచేయాలి..

ఎమ్మెల్యే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్‌యాదవ్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం పిలుపునిచ్చారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో కార్యకర్తల సమావేశం నిర్వహించారు.

సభను విజయవంతం చేద్దాం..

మంత్రి కేటీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని లింగసానిపల్లి సర్పంచ్ జంగయ్య కోరారు. శనివారం గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.

పేదల సంక్షేమానికి ప్రధాని కృషి



వెల్దండ మండలం కొట్రలో ప్రచారం నిర్వహిస్తున్న ఆచారి

వెల్దండ/చారకొండ: దేశ ప్రజల సంక్షేమానికి ప్రధాని నరేంద్రమోడీ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని ఆచారి పేర్కొన్నారు. శనివారం మండలంలోని కొట్ర, కొట్రతాండ, తిమ్మినోనిపల్లి, రాచూర్ గ్రామాల్లో బీజేపీ అభ్యర్థి ఆచారి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి కార్యకర్త ప్రచారం చేయాలన్నారు. పేదల సంక్షేమానికి ప్రధాని ఎంతో కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల కోసం అమలు చేసిన పథకాలను కేసీఆర్ అడ్డుకుంటున్నారని ఆరోపించారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో శేఖర్‌రెడ్డి, విజేందర్‌రెడ్డి, బాలస్వామి, జంగయ్యయాదవ్, చక్రవర్తిగౌడు, రహిమతుల్లా, సిద్దు, శ్రీనివాస్‌రెడ్డి, గీతారాణి తదితరులు ఉన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం..

దేశ భవిష్యత్ ప్రజా సంక్షేమమే బీజేపీ ధ్యేయమని కల్వకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి తల్లోజు ఆచారి అన్నారు. శనివారం మండలంలోని జూపల్లిలో పార్టీ కార్యాలయం ప్రారంభించారు. గ్రామంలో యువత, చదువుకున్నవారు ఆలోచన చేయాలని తెలిపారు. పార్టీ గెలుపుకోసం యువకులు, నాయకులు పనిచేయాలని పిలుపునిచ్చారు.

మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించండి



తాడూరులో పూజలు చేసి ప్రచారం ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



తెలకపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బిజినేపల్లి/తెలకపల్లి/తాడూరు: తెలకపల్లిలో శనివారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఎమ్మెల్యే మర్రిజనార్దన్‌రెడ్డిని మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఆయన సొంత ఖర్చులతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని ఆయనను మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు లక్ష్మమ్మ, విజయలక్ష్మి, నాయకులు శ్రీను, చందు, శివశంకర్, భాస్కర్, నవీన్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

- బిజినేపల్లి మండల కేంద్రంలో ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి శనివారం వ్యాపార దుకాణాల్లో ప్రచారం చేశారు. ముందుగా గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. ఆ తర్వాత వ్యాపార దుకాణాల వద్దకు వెళ్లి ఓట్లను అడిగారు.
- తాడూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు శనివారం ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రంలో పూజల అనంతరం మొదటి వార్డులో తిరిగి ప్రజా సంక్షేమం కేసీఆర్ వల్లనే సాధ్యమవుతుందని తెలిపారు. యార రమేష్, పర్వతాలు, కృష్ణయ్య, గౌరికుమార్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనాలు అమలు చేయాలి



మాట్లాడుతున్న ఆంజనేయులు

నాగర్‌కర్నూల్ రూరల్: రాష్ట్ర వ్యాప్తంగా కోటి మంది అసంఘటిత రంగంలో పనిచేస్తున్న వారికి కనీస వేతనాలు అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు విమర్శించారు. శనివారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కలిపిస్తామని ఏ ఒక్క రాజకీయ పార్టీ తమ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చలేదన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు మాయమాటలు చెప్పి కార్మికవర్గ ప్రయోజనాలను ఏ మాత్రం పట్టించుకోకుండా డబ్బు, మద్యం ఆశ చూపి కార్మిక వర్గాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. కార్మికులకు సంక్షేమ బోర్డు లేకపోవడం వల్ల వారి జీవితాలను ప్రమాదకర పరిస్థితుల్లో పడేస్తున్నారని ఇప్పటికైన అసంఘటిత రంగ కార్మికులు, స్కీం వర్కర్లు, అంగన్‌వాడీ, ఆశ, మున్సిపల్ తదితర రంగాల కార్మికుల ప్రయోజనాలు కాపాడేందుకు ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌లు, పర్వతాలు, రామయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

తాడూరు: మండలంలోని చర్లిటిక్యాలలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నాగయ్య(60) అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి కూచుకుళ్ల రాకేష్‌రెడ్డి రూ.10వేల ఆర్థికసాయం శనివారం అందజేశారు. నాగయ్య మృతి పార్టీకి తీరని లోటని తెలిపారు.

కొల్లాపూర్: స్థానిక మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికుడు పసుపుల సాయిలు అనారోగ్యంతో బాధపడుతుండడంతో ఆయన వైద్య ఖర్చుల కోసం రూ.10 వేలు మున్సిపల్ కమిషనర్ రాజయ్య అందజేశారు. సాయిలుకు అండగా ఉంటామని తెలిపారు.

